తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

25 మార్చి 2024

సంపుటి : 01

సంచిక : 297

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ఎనిమిదో రోజు
# ఈడీ కస్టడీలో కవిత



తరంగాలు/-న్యూఢిలీ

ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ వ్యవహారంలో ఎనిమిదో రోజు ఈడీ అధికారులు కవితను విచారించారు. తాజాగా కస్టడీ పొడగింపు అప్లికేషన్ లో మెన్షన్ చేసిన అంశాలపై ఆరా తీసారు. సౌత్ గ్రూప్ లో నగదు బదిలీ/వినియోగంలో కీలక పాత్ర పోశించిన కవిత మేనల్లుడు మేక శ్రీ శరణ్ టార్గెట్ గా కవితను విచారించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా శరణ్ బిజినెస్, లావాదేవీల అంశంపై మరోసారి కవితను ప్రశ్నించారు. దీంతో పాటు ఐటీఆర్, కుటుంబ వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పలు సమాచారాన్ని కోరినట్లు తెలిసింది. ఇప్పటికే ఈ అంశాలపై కవితను ప్రశ్నించిన ఈడీ%ొా%ఆమె నుంచి ఎలాంటి సమాచారాన్ని రాబట్టలేకపోయామని తాజాగా కోర్టుకు వెల్లడించిన విషయం విధితమే. పైగా కవిత తమ ప్రశ్నల నుంచి తప్పించుకునేందుకు కుంటి సాకులు చెబుతోన్నారని, విచారణకు సహకరించడంలేదని ఆరోపించింది. దీంతో కవిత నుంచే కాకుండా%ొా% లిక్కర్ వ్యాపారీ సమీర్ మహేంద్రు వైపు నుంచి మేక శరణ్ పాత్రపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది. తమ ముందు విచారణకు హాజరుకావాలని ఇప్పటికే సమీర్ మహేంద్రుకు ఈడీ సమన్లు జారీ -మిగతా 2 లో

# మల్కాజిగిరిలో వేడెక్కిన రాజకీయం

- ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు
- ఆరు' గ్యారంటీలతో రంగంలోకి కాంగ్రెస్
- మోడీ భజన, అభ్యర్థి సెల్ఫ్ డబ్బాతో బీజేపీ ముందుకు..
- గత అభివృద్ధి మాటున బీఆర్ఎస్ ప్రచారం
- ' మల్కాజిగిరి' సెగ్మెంట్‌లో త్రిముఖ పోటీ ఏడు నియోజకవర్గాల్లో వేడెక్కిన రాజకీయం




తరంగాలు/ మల్కాజిగిరి

మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లో జెండా ఎగరేయడానికి ప్రధాన పార్టీల అభ్యర్థులు రె'ఢ' అవుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఇప్పటికే ప్రచారం మొదలు పెట్టారు. గెలుపే లక్ష్యంగా ముగ్గురూ ఎవరికి వారే ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఆరు గ్యారంటీల పేరు, వంద రోజుల పాలన పేరుతో కాంగ్రెస్ ప్రచారంలో దూసుకెళ్తుంటే.. బీజేపీ మోడీ భజనతోపాటు అభ్యర్థి సెల్ఫ్ డబ్బాతో ప్రచారం నిర్వహిస్తున్నది. ఇక బీఆర్ఎస్ గతంలో వారి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ, వంద రోజుల పాలనలో అధికార కాంగ్రెస్ వైఫల్యాలను ప్రస్తావిస్తూ ప్రచార పర్వం సాగిస్తున్నది. నియోజకవర్గం పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ -మిగతా 2 లో



## అందెశ్రీ దంపతులకు సీఎం సత్కారం

తరంగాలు/ హైదరాబాద్:

రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీత రచయిత అందెశ్రీ దంపతులను ముఖ్యమంత్రి శీ రేవంత్‌రెడ్డి దంపతులు సన్మానించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. అలాగే ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ అవార్డు గ్రహీతలు అందె భాస్కర్ (డప్పు వాయిద్యం), పేరిణి రాజ్‌కుమార్ నాయక్ (పేరిణి నత్యం) ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం వారిని అభినందించారు. మరో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# లష్కర్‌లో పోరు రసవత్తరం..!

- గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- సరికొత్త వ్యూహాలతో ప్రజల్లోకి వెళ్లేలా కార్యచరణ
- ఎన్నికల్లో విజయంపై ఎవరి దీమా వారిదే..



తరంగాలుజ-సిటీబ్యూరో

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగురువేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారు. ఇప్పటికే ప్రత్యర్థి పార్టీల్లోని కీలక నేతలను చేర్చుకుంటూ.. ఆ పార్టీలను బలహీనపర్చే పనిలో నిమగమయ్యారు. అంతేగాక ఎలాగైనా ఇక్కడ ప్రస్తుత ఎంపీ, కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఓటమే లక్ష్యంగా పనిచేయాలని క్యాడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు. ఆ నేపథ్యంలోనే ఖైరతాబాద్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్‌ను ఇక్కడి నుంచి బరిలోకి దింపారు. కాంగ్రెస్ హయాంలో దానం నాగేందర్ రెండుసార్లు మంత్రిగా, ఆ పార్టీ -మిగతా 2 లో

## 100 రోజుల కాంగ్రెస్ పాలనలో 180 మంది రైతులు ఆత్మహత్య



తరంగాలు/ హైదరాబాద్:

కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గేట్లు తెరావాల్సింది నేతల కోసం కాదని .. రైతుల కోసమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. జనగామ జిల్లా దేవరుప్పలలో ఆదివారం పర్యటించిన హరీశ్ రావు ఎండిన పంటలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ లో చేరికల కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్తున్న సీఎం రైతులు చనిపోతుంటే పరామర్శించేందుకు మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు. ఎకరానికి రూ.25వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు రైతుల వద్దకు వెళ్లి వారిలో ఆత్మవిశ్వాసం కల్పించాలని కోరారు.



## యూట్యూబ్ ఛానళ్లపై క్రిమినల్ కేసులు పెడతాం

తరంగాలు-హైదరాబాద్

కుట్రపూరితంగా అసత్యాలను ప్రచారం చేస్తూ, పరువునష్టం కలిగిస్తున్న యూట్యూబ్ ఛానళ్లపై క్రిమినల్ కేసులు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. కచ్చితంగా అలాంటి ఛానళ్లపై పరువు నష్టం దావాలు వేస్తామన్నారు. వ్యక్తిగతంగా తనను, తమ పార్టీని దెబ్బతీయాలన్న కుట్రతోనే కొన్ని యూట్యూబ్ ఛానళ్లు వ్యవహరిస్తున్నాయనీ, ఇలాంటి వాటిపై అధికారికంగా గూగుల్‌కి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రజలు ఇలాంటి ఛానళ్ల -మిగతా 2 లో

# కేజ్రీవాల్ అరెస్ట్‌తో నియంతృత్వ పాలనలోకి భారత్

- కేంద్ర ఏజెన్సీలతో అక్రమ అరెస్టులు
- మేధావులు, సామాజికవేత్తల ఆందోళన



తరంగాలు/న్యూఢిల్లీ

భారత్‌లో ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత కేజ్రీవాల్ అరెస్ట్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ లిక్కర్ పాలసీలో స్కామ్ జరిగిందంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను ఇటీవల అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. -మిగతా 2 లో



# మల్కాజిగిరిలో వేడెక్కిన రాజకీయం

(మొదటి తరువాయి)

నియోజకవర్గాల్లో రాజకీయం వేడెక్కింది. సీఎం సిట్టింగ్ స్థానం కావడంతోపాటు మినీ భారత్‌గా పిలువబడే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంపై ప్రధాన పార్టీలు గురి పెట్టాయి. బీజేపీ నుంచి ఈటల రాజేందర్, కాంగ్రెస్ తరపున వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునితా మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి రాగిడి లక్ష్మారెడ్డి బరిలో దిగడంతో రాజకీయం వేగంగా వేడెక్కింది. బీజేపీ ఇప్పటికే రోడ్డు షోలు నిర్వహించి ఓటర్లను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తుండగా.. కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేస్తోంది. ఇక బీఆర్ఎస్ కూడా తన ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరుపుతూ, క్యాడర్‌ను కదిలించే ప్రయత్నం చేస్తోంది.




**మూడు జిల్లాలు.. ఏడు అసెంబ్లీ స్థానాలు**

మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గాలతోపాటు రంగారెడ్డి జిల్లాలోని ఎల్బీనగర్, హైదరాబాద్ జిల్లాలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాల్లో విస్తరించి ఉంది. ఇది సీఎం రేవంత్‌రెడ్డి సిట్టింగ్ స్థానం కావడంతో పాటు మినీ భారత్‌గా పేరుండటంతో ప్రాధాన్యత సంచతరించుకుంది. ఈ సెగ్మెంట్‌లో ఏడు నియోజకవర్గాలతో కలిపి 37,28,519 మంది ఓటర్లు ఉన్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్**

తన సిట్టింగ్ స్థానం కావడంతో 'మల్కాజిగిరి'పై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇప్పటికే మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ కీలక నేతలతో సమావేశమై దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ ప్రచారంలో దూకుడు పెంచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. ఆరు గ్యారంటీలతోపాటు గత ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, బీజేపీ ఆగడాలను అర్థమయ్యేలా విడమడిచి చెబుతూ ముందుకు సాగుతున్నారు.

**బీఆర్ఎస్ మందగమనం..**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఇంకా స్పీడ్ అందుకోలేదు. అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఇప్పటికే మాజీ మంత్రి మల్లారెడ్డి నివాసంలో నియోజకవర్గం పరిధిలోని అందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా సమావేశమైనా ప్రచారం మాత్రం మందకొడిగానే సాగుతోంది. ఆరుగురు ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ వారే అయినా సరైన సహకారం లేకపోవడంతో అభ్యర్థి అంతర్మథనంలో పడ్డారు. రానున్న రోజుల్లో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. చివరికి 'మల్కాజిగిరి' ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి..!

**రామమందిరం, కేంద్ర పథకాలే అస్త్రాలు..**

బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఇప్పటికే పార్లమెంట్ పరిధిని ఓ సారి చుట్టేశారు. ప్రధాని నరేంద్ర మోడీ భజన చేస్తూ, తన సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాను గెలిస్తే ఏం చేస్తారో చెప్పకుండా.. కాంగ్రెస్ తనపై చేసి వ్యాఖ్యలు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. అన్ని అసెంబ్లీ స్థానాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు, బస్తీలు, పురపాలక సంఘాలు, డివిజన్లు, గ్రామాల వారీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం మొదలు అర్థరాత్రి వరకు ప్రచారంలోనే ఉంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, అయోధ్యలో రామమందిరమే ఎజెండాగా ఈటల ముందుకు సాగుతున్నారు.

# లష్కర్‌లో పోరు రసవత్తరం..!

(మొదటి తరువాయి)

గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా సేవలందించిన అనుభవం ఎన్నికల్లో పార్టీ విజయానికి కలిసిసోచ్చే అంశంగా భావిస్తున్నారు. ఇదిలావుంటే ఇప్పటికే దానం అన్ని నియోజవర్గాల్లోని పాత, కొత్త క్యాడర్‌తో మాట్లాడే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంఐఎంతో కూడా మంచి సంబంధాలు కలిగివుండటం ఆయనకు మరో అడ్వాంటేజ్ అని చెబుతున్నారు. అంతేగాక ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఆయనకు రానున్న ఎన్నికల్లో సహకారమందించినా ఆశ్చర్యపో నక్కర్లేదు. మాస్ లీడర్‌గా పేరున్న దానం నాగేందర్‌కు ప్రజల్లో మంచి గుర్తింపు ఉండటంతో పాటు అదేస్థాయిలో వ్యతిరేకత కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ఎంపిక కాంగ్రెస్ పార్టీకి ఏ మేరకు లాభం చేస్తుందనేది వేచిచూడాలి.

**కార్పొరేటర్ నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన పద్మారావు..**

సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎట్టకేలకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను ఆ పార్టీ అధినేత కేసీఆర్ తాజాగా ప్రకటించారు. సికింద్రాబాద్ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పద్మారావు గౌడ్.. కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలకు సేవలందించారు. సికింద్రాబాద్ ప్రజలకు ఆయన 'పజ్జన్న'గా సుపరిచితులు. ఇదిలావుంటే సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో అంబర్‌పేట, ముషీరాబాద్, సనత్‌నగర్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, నాంపల్లి, సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లుండగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో నాంపల్లి మినహా.. మిగతా ఆరు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారు. వారిలో ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్ ఇప్పుడు సికింద్రాబాద్ లోక్‌సభకు కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నారు. నగర పరిధిలో అంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండటం ఈ ఎన్నికల్లో పద్మారావుకు కలిసొచ్చే అంశమే. కానీ ప్రస్తుత ఎమ్మెల్యేలు ఏ మేరకు పద్మారావుకు సహకరిస్తారోనని అప్పుడే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు సీఎం రేవంత్ ఆపరేషన్ ఆకర్ష్ నేపథ్యంలో ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఎవరూ ఉంటారో.. ఎవరు ఉండరో.. తెలియని అయోమయ పరిస్థితి నెలకొని ఉంది. మొత్తానికి ఒకటి రెండు రోజుల్లో సికింద్రాబాద్ జనరల్ బాడీ మీటింగ్ పెట్టుకొని ప్రజల్లోకి వెళ్తామని ఆదివారం పద్మారావు గౌడ్ నివాసంలో గ్రేటర్ మంత్రులు, ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

**బస్తీ బాటతో ప్రజల్లోకి బీజేపీ**

అన్ని పార్టీల కంటే ముందుగానే సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థిగా కిషన్ రెడ్డి పేరు ఆ పార్టీ ప్రకటించింది. దీంతో ఆయన పార్టీ అగ్రనేతల ఆదేశాలతో సభలు, సమావేశాలతో సంబంధం లేకుండా బస్తీల్లో పర్యటనలు చేపడుతున్నారు. నిత్యం కాలనీల్లో పర్యటిస్తూ.. జనంతో మమేకమవుతున్నారు. ఇప్పటికే అంబర్‌పేట్, సనత్‌నగర్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో మహిళలు, పుర ప్రముఖులు, కాలనీ పెద్దలు, అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చిస్తున్నారు. కానీ సికింద్రాబాద్ ఎంపీగా గెలిచిన ఈ ఐదేండ్లలో ఆ ప్రాంతవాసులు ఆశించిన స్థాయిలో ఆయన అభివృద్ధి చేయలేదనే చర్చ నడుస్తోంది. దాంతో బస్తీల్లో పర్యటనల సందర్భంగా ఎవరైనా అభివృద్ధి గురించి మాట్లాడితే.. సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేల అభివృద్ధి, రామప్ప, రామమందిరం దేవాలయాల గురించి మాట్లాడుతున్నారని చెబుతున్నారు.

## ఎనిమిదో రోజు
# ఈడీ కస్టడీలో కవిత

(మొదటి తరువాయి)

చేసింది. అయితే ఏ రోజు సమీర్ ను విచారిస్తారనే అంశంపై తెలిపేందుకు ఈడీ అధికారులు నిరాకరించారు. కేవలం సమీర్ ను ఒక్కడినే విచారిస్తారా లేక ఇప్పటికే ఈ కేసులో అప్రూవర్లుగా మారిన సౌత్ గ్రూప్ లోని కవిత మాజీ సీఏ బుచ్చిబాబు, మాగుంట రాఘవ్, మాగుంట శ్రీనివాస్ లుతో కలిపి విచారిస్తారా? అనే విషయం తెలియాల్సి ఉంది.

ఇతరులతో కలిపి కవిత విచారణ తొలి ఏడు రోజులు కస్టడీలో భాగంగా కేవలం ఐదు రోజులు మాత్రమే కవితను ఈడీ అధికారులు విచారించారు. ఇదే టైంలో మరో నలుగురు వ్యక్తులను కూడా ఈడీ అధికారులు ప్రత్యేకంగా విచారించారు. ఈ సందర్భంగా వీరు ఇచ్చిన స్టేట్మెంట్ ల ఆధారంగా కవితను క్రాస్ ఎగ్జామిన్ (కన్ఫ్రంటేషన్) చేసినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది. వంద కోట్ల ముడుపులు, మరో రూ. 192.8 కోట్ల అక్రమార్జనతో కలిపి మొత్తం రూ. 292.8 కోట్ల వ్యవహారంపై కవిత భాగస్వామ్యం ఉన్నట్లు ఈడీ చెబుతోంది. దీనికి సంబంధించి కవిత పాత్ర, ఆమె మేనల్లుడు శరణ్ కీ రోల్ పై మరికొందరిని విచారించాల్సి ఉందని పేర్కొంది. ఈ విచారించాల్సిన జాబితాలో ఉన్న వ్యక్తులతో కవితను కలిపి ప్రశ్నించే అవకాశం ఉందని ఈడీ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇండో స్పిరిట్ లో కవిత కు డమ్మీ పర్సన్ గా వ్యవహరించిన అరుణ్ రామ చంద్ర పిళ్లై, అరబిందో కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్ర ల పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే, ఆప్ తరపున స్కాంలో ప్రధాన పాత్ర పోశించిన విజరు నాయర్ ను విచారించనున్నట్లు తెలిపింది. కాగా, ఎనిమిదో రోజు సైతం ఆమె కుటుంబ సభ్యులు కవితను కలిశారు.

# కేజ్రీవాల్ అరెస్ట్‌తో నియంతృత్వ పాలనలోకి భారత్

(మొదటి తరువాయి)

దీంతో, ఆయన అరెస్టుపై కాంగ్రెస్, డీఎంకే, శివసేన, బీఆర్ఎస్ వంటి రాజకీయ పార్టీల నుంచే కాకుండా మేధావులు, సామాజిక కార్యకర్తల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈడీ, ఐటీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు ఏజెన్సీల సాయంతో అక్రమ అరెస్టుల ద్వారా ప్రతిపక్ష నాయకులను మోడీ సర్కారు అణగదొక్కుతున్నదని విమర్శలు వెల్లువెత్తాయి. ఒకవేళ ప్రతిపక్ష నాయకులు తమపై ఉన్న కేసులు కానీ, విచారణలు కానీ మాఫీ కావాలంటే ఉన్న ఏకైక మార్గం వారు బీజేపీలో చేరటమేననీ, రాబోయే ఎన్నికల్లో ఈ విధంగా లబ్ది పొందాలనే లక్ష్యంతోనే మోడీ సర్కారు ముందుకు వెళు తున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పుడు, కేజ్రీవాల్ వంటి ఒక కీలక నాయకుడి అరెస్టుతో దేశం నియంతృత్వ పాలనలోకి వెళ్లిందని మేధావులు ఆరోపిస్తున్నారు. 2015లో ఢిల్లీ అసెంబ్లీలో 70 స్థానాలకు గానూ 68 సీట్లను గెలుచుకొని చరిత్ర సృష్టించిన కేజ్రీవాల్.. అప్పటి నుంచి ప్రజాభిమానాన్ని చూరగొన్న ఆయన పార్టీ.. ఢిల్లీలో ఇప్పటి వరకూ అధికారాన్ని నిలబెట్టుకున్నదనీ, పంజాబ్‌లోనూ ప్రభుత్వాన్ని ఏర్పర్చిందనీ, ఇతర రాష్ట్రాల్లోనూ కొన్ని సీట్లను గెలుచుకొని తన పట్టు నిలబెట్టుకున్నదని చెప్పారు. 2019లో ప్రధాని మోడీపై వారణాసి నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్ ఓటమి చెందినా.. తన పోరాటం వెనక గల కారణాన్ని ప్రజలకు తెలియజేయటంలో సఫలమయ్యారని విశ్లేషకులు అంటున్నారు. కేంద్రంలో బీజేపీ ఓటమే లక్ష్యంగా పలు ప్రతిపక్ష పార్టీల కలయికతో ఏర్పడిన 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్, ఆప్ కీలకంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీలూ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయటానికి సీట్లనూ పంచుకున్నాయి. దీంతో కూటమిని బలహీనపర్చే చర్యలో భాగంగానే ఆప్‌ను బలహీనపర్చే ప్రయత్నాన్ని మోడీ సర్కారు చేస్తున్నదనీ, ఇందులో భాగమే కేజ్రీవాల్ అరెస్టని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. 2014లో కేంద్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ మోడీ సర్కారు తన పరిధిని దాటి వ్యవహరించిందని వారు చెప్తున్నారు. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, 400కు పైగా సీట్లను సాధించాని కాషాయపార్టీ లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీలను అణచివేయటమే టార్గెట్‌గా మోడీ సర్కారు పని చేస్తున్నదని అంటున్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నశింపజేయటానికి.. అదే ప్రజాస్వామ్యాన్ని ఉపయోగించుకొని ఆయన అధికారంలోకి వచ్చారని ఆరోపిస్తున్నారు. మొదటిసారి, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ.. ఆరెస్సెస్ సిద్ధాంతాలను అమలు చేసే చర్యకు పూనుకున్నారని మేధావులు, సామాజిక కార్యకర్తలు చెప్తున్నారు. 2019లో, కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) అమలు, ఆర్టికల్ 370 రద్దు, సాగు చట్టాలు, లేబర్‌కోడ్‌లు వంటి నిర్ణయాలతో చిచ్చు రేపారని గుర్తు చేస్తున్నారు.

# యూట్యూబ్ ఛానళ్లపై క్రిమినల్ కేసులు పెడతాం

(మొదటి తరువాయి)



కు ఆదివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ ఛానళ్లు కొన్ని, ఏలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయని చెప్పారు. ప్రజలను తప్పుతోవ పట్టించేలా థంబ్ నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో అబద్ధాలను చూపిస్తున్నాయని మండిపడ్డారు. గుడ్డి వ్యతిరేకతో అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడో ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను, ఫేక్ న్యూస్‌లను ప్రచారం చేస్తున్నాయన్నారు.

**రైతుల్ని కాపాడండి : బీఆర్ఎస్ నేతల విజ్ఞప్తి**

రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయనీ, ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి, నల్గొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. బ్యాంకులు అప్పులు ఇవ్వకపోయినా, రైతులు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ప్రయివేటు అప్పులు తెచ్చుకుంటున్నారని అందోళన వ్యక్తం చేశారు. లక్షలాది ఎకరాల పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయనీ, కాళేశ్వరం నుంచి 100 టీఎంసీల నీరు లిఫ్ట్ చేసుకునే అవకాశం ఉన్నా చేయలేదనీ, కుంగిన పిల్లర్ల పేర్లు చెప్పి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. దేశరాజధాని ఢిల్లీ ఎన్నికల్లో తరచూ ఓడిపోతున్నామనే మోడీ ప్రభుత్వం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిందనీ, రెండేండ్లు విచారించిన కేంద్ర దర్యాప్తు సంస్థలు ఒక్క ఆధారం సంపాదించలేకపోయాయని అన్నారు. ఎమ్మెల్సీ కవితపై పెట్టిన కేసు రాజకీయ ప్రేరేపితమేననీ, అది వీగిపోతుందనే విశ్వాసం తమకు ఉందన్నారు.

# ప్రధాని మోడీ పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదు

**- : మంత్రి సీతక్క**



తరంగాలు-హైదరాబాద్ :

భారతీయ జనతా పార్టీపై మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని మంత్రి సీతక్క విమర్శించారు. బీజేపీ పాలనలో అక్షింతలు, రామమందిరం, పూల్వామా దాడి ఘటనలు తప్పా.. అభివృద్ధి శూన్యమని అసహనం వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా భైంసాలో ముధోల్ అసెంబ్లీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములో మంత్రి సీతక్క మాట్లాడుతూ .కాంగ్రెస్ ప్రభుత్వం తల్లీబిడ్డల పాలనను మంత్రి సీతక్క అందిస్తుందన్నారు. మహిళ సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత ఇస్తుందని.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని వెల్లడించారు.దేశంలో కాంగ్రెస్ తోనే నిజమైన అభివృద్ధి జరుగుతుందని ,బీజేపీ పాలనలో కార్పొరేట్ సంస్థలకు తప్పా.. పేదలకు సంక్షేమం జీరో అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మెరుగైన భారతదేశ నిర్మాణ సంకల్పాన్ని బలోపేతం చేయాలి

**- సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి**
**-భగత్ సింగ్‌కు సిపిఎం ఘన నివాళి**



తరంగాలు-న్యూఢిల్లీ బ్యూరో

మెరుగైన భారతదేశ నిర్మాణ సంకల్పాన్ని బలోపేతం చేయాలని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు, అమరవీరులు షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఘనంగా నివాళి అర్పించింది. ఈ మేరకు సిపిఎం కేంద్ర కార్యాలయం (ఎకె గోపాలన్ భవన్)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగత్‌సింగ్ చిత్రపటానికి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ గణతంత్ర, లౌకిక, ప్రజాస్వామ్య లక్షణాన్ని కాపాడుకునేందుకు, దేశ ప్రజలందరూ సమానమైన, దోపిడీ రహిత సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి భగత్ సింగ్ ఊహించిన విధంగా మెరుగైన భారతదేశాన్ని నిర్మించాలనే సంకల్పాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, తపన్ సేన్, నిలోత్పల్ బసు, కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో చికిత్స పొందుతూ జర్నలిస్ట్ మృతి

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం**



పినపాక/తరంగాలు

హైదరాబాదు మెడి లైఫ్ హాస్పిటల్ లో తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతు పినపాక నియోజకవర్గం మణుగూరు కు చెందిన పీపుల్స్ డైరీ రిపోర్టర్ జగన్నాథ రాజు ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న హైదరాబాదులో ఉన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వెంటనే మెడి లైఫ్ హాస్పిటల్ కి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పీపుల్స్ డైరీ జర్నలిస్ట్ జగన్నాథ రాజు కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని తెలియజేశారు. జర్నలిస్ట్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, వివిధ పార్టీ నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు సంతాపం తెలియజేశారు.

# గోటి తలంబ్రాలతో భద్రాచలం వరకు పాదయాత్ర

**- జానంపేట నుండి మొదలుపెట్టిన భక్తజనం**



పినపాక/తరంగాలు

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి నవమి కల్యాణానికి గాను పినపాక మండలం జానంపేట హనుమాన్ ఆలయం నుండి గోటితో ఒలిచిన గోటి తలంబ్రాలతో ఆదివారం పాదయాత్రగా భక్తజనం బయలుదేరారు. గత 10 సంవత్సరాలనుండి గోటి తలంబ్రాలు వలిచి భద్రాచలం వరకు పాదయాత్రగా వెళ్లి దేవస్థానంలో అందిస్తామని తెలియజేశారు. జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ తలపై తలంబ్రాలు పెట్టుకొని మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు పాదయాత్రగా బయలుదేరారు.

# కాంగ్రెస్ పార్టీని బధనం చేస్తే ఎవరినైనా సరే వదిలి పెట్టేది లేదు



పినపాక/తరంగాలు

అమాయకులను నమ్మించి పార్టీ పేరు చెప్పి మోసం చేసే కేటుగాల్లని వదిలిపెట్టం.

కాంగ్రెస్ లో గుంటనక్కలు అనే వార్త కథనానికి స్పందించిన కొందరు గోపాలరావుపేట కాంగ్రెస్ పార్టీ యువకులు, వలస ఆదివాసి గ్రామమైన చింతలపాడు వెళ్లి నిజానిజాలు తెలుసుకున్నారు. కొందరు వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం అమాయక గిరిజనులు వాడుకున్నారని తెలుకొని. కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తెస్తున్న వ్యక్తులపై మండిపడ్డారు. ఒక్కరు చేసిన తప్పిదం వల్ల గ్రామంలో యువ నాయకుల అందరి పై బురద చల్లారన్నారు. తెల్ల చొక్కా వేసుకుని తిరిగి మేము నాయకులు అని చెప్పుకునే అందరిని నమ్మొద్దని గిరిజనులతో అన్నారు.ఎమ్మెల్యే పాయం పాల్గొన్నారని కలిసి గ్రామంలో పార్టీకి నష్టం చేస్తున్న ఆ మోసకారి నాయకుడి గురించి వివరించి సరైన బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో డొంకెన సాంబశివరావు, గోరెంట్ల శ్రీనివాస్ యువ నాయకులు బండారి గిరిప్రసాద్, కోల నరేష్, కొండ రాకేష్, జలగం మహేష్, కోరం ఉదయ్ కుమార్, అనిపెద్ది జంపయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో హెూలీ వేడుకలు

**-వచ్చే హెూలీ నాటికి అర్హులంతా ఇందిరమ్మ కొత్త ఇళ్లలో ఉంటారు**

**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా కూసుమంచి:

అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చబోతోందని.. వచ్చే హెూలీ నాటికి పేదలంతా ఇందిరమ్మ కొత్త ఇళ్లల్లో ఉంటారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి లోని మంత్రి పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో గిరిజన మహిళలు, నాయకులతో కలిసి ముందస్తుగా రంగుల పండుగ సంబరాలు జరుపుకున్నారు. సతీమణి శ్రీలక్ష్మి తో కలిసి బంజారాలతో ముచ్చట కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి.. తన సతీమణి శ్రీలక్ష్మితో కలిసి వివిధ తండాల నుంచి వచ్చిన బంజారా మహిళలతో ముచ్చటించారు. సంప్రదాయబద్ధంగా జరుపుకునే హెూలీ వేడుకల విశేషాలు వారి మాటల్లోనే తెలుసుకున్నారు. ఆ తర్వాత అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారంటీల అమలు ఆరంభమైందని, అర్హులందరికీ లబ్ధి చేకూరుతోందని అన్నారు. ప్రాధాన్యం ప్రకారం అందరికీ న్యాయం జరిగేలా మన పొంగులేటి శీనన్న కృషి చేస్తున్నారని అన్నారు. ఈ హెూలీ పండుగను అంతా సంతోషంగా, సంబరంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ ఆంక్షలు

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. హెూలి రోజున రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, బైక్‌లపై తిరుగుతూ ఇతరులకు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని పెర్కొన్నారు. వాహనాలపై గుంపులు.. గుంపులుగా ప్రయాణించవద్దని ఒకవేళ అలా ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా హెూలీ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..అదేవిధంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్లపై పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, ప్రయాణీకులపైనా.. వాహనాలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లరాదనీ తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం లేకుండా ఉండడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆదివారం 24 మార్చి 2024 ఉదయం అరు గంటల నుంచి మంగళవారం 26 మార్చి2024 ఉదయం అరు గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు.మద్యం దుకాణాలు, బార్లు బంద్: హెూలీ పండగ నేపథ్యంలో మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్‌లు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు మూసివేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నెల 25వ తేదీన హెూలీ పండుగను పురస్కరించుకొని సోమవారం25 మార్చి2024ఉదయం అరు గంటల నుంచి, మంగళవారం 26 మార్చి2024 ఉదయం అరు గంటల వరకు వైన్స్ షాపులు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు, కల్లు దుకాణాలను 24 గంటల పాటు మూసివేయలని సూచించారు.

# మట్టిలో మాణిక్యాలు నల్లబెల్లి యువత

**-సర్కారు కొలువులను సాధించిన నల్లబెల్లి విద్యార్థులు...**

**-నిరుపేద యువతికి దక్కిన ఆర్టీసీ ఉద్యోగం...**

**-గ్రూప్ ఫోర్త్ లో సౌజన్యకు దక్కిన క్లారికల్ పోస్ట్...**



తరంగాలు ప్రతినిధి వర్ధన్నపేట

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం వివిధ శాఖల్లో చేపట్టిన నియమకాల్లో నల్లబెల్లి ప్రభుత్వ హైస్కూల్లో చదువుకున్న యువతీ, యువకులు వరుసగా ఉద్యోగాలు సాధించి మట్టిలో మాణిక్యాలుగా ప్రతిభను చాటుకుంటున్నారని డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు. ఆదివారం మండలంలోని నల్లబెల్లిలో ఎక్లేసియా ప్రార్థన మందిరంలో కొండేటి సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల వెలువడిన గ్రూపు ఫోర్త్ ఫలితాల్లో నల్లబెల్లి చెందిన బిర్రు సౌజన్య ఆర్టీసీ లో క్లారికల్ పోస్టులో అకౌంటెంట్ గా నియమించబడడం అభినందనీయమన్నారు. ముందుగా సౌజన్యను పూలమాలలు శాలులతో ఘనంగా సన్మానించారు. అనంతరం కొమురయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అతికొద్ది కాలంలోనే నల్లబెల్లి ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో విద్యానభ్యాసించిన నిరుపేద విద్యార్థులు తాటికాయల రంజిత్ కానిస్టేబుల్ గా, తాటికాయల మౌనిక గురుకుల పాఠశాలల పిటిగా, బిర్రు సౌజన్య ఆర్టీసీలో అకౌంటెంట్గా వరుసగా ఉద్యోగాలు సాధించి నల్లబెల్లి విద్యానగర్ కు పూర్వవైవాన్ని తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ పెద్దలు గ్రామస్తులు బిర్రు ఏలియా, గోలి పుల్లయ్య ,క్రిస్టఫర్ బిర్రు కరుణాకర్, కుమారస్వామి, జక్కి గోపాల్, పిడి మానస, పూలమ్మ, సారమ్మ, గోలి రజిత, స్వరూప, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా కొండేటి మధుకర్

**-నియామక పత్రం అంజేసిన నరుకుడు వెంకటయ్య**



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కొండేటి మధుకర్ ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య వర్ధన్నపేట మండల కేంద్రంలో మధుకర్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ తనను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట్ట బాబు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు..

# డివిజన్లో ఘనంగా హెూలి సంబరాలు

**-కార్పొరేటర్ గందె కల్పన నవీన్**



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:

హెూలీ పర్వదినం సందర్భంగా వరంగల్ పిన్నవారి వీధిలో కాముని దహన కార్యక్రమం స్థానికుల కోలాహలం డప్పు చప్పుల్ల మధ్య జరిగింది. 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో హెూలీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డివిజన్లోని పిల్లలకు, స్థానికులకు హెూలీ రంగులతో పాటు మిఠాయిలు పంపిణీ చేసి అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసే కార్పొరేటర్ గందె కల్పన నవీన్ మాట్లాడుతూ దేశమంతా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకునే సంబరాల పండుగే ఈ హెూలీ పండుగని మన ఆచార వ్యవహారాలను సాంప్రదాయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని అనాదిగా వస్తున్న ఆచారాలను మనం పాటించినప్పుడే భావితరాల పురోభివృద్ధి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫలని సేవాదళ్ అధ్యక్షులు బొడ్ల రవీంద్రనాథ్, శ్రీనాథ్, రాధే శ్యాం, పురప్రముఖులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్
# దామెర మండల నూతన కమిటీ ఎన్నిక

తరంగాలు/ దామెర:
ఆదివారం రోజున ఎం ఆర్ పి ఎస్ దామెర మండల విస్తృత స్థాయి సమావేశానికి గజ్జి ప్రదీప్ మాదిగ అధ్యక్షతన వహించగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎం ఆర్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ గారు పాల్గొని, మాట్లాడుతూ ఎస్సీల ఏ బి సి డి వర్గీకరణ లక్ష్యసాధన కోసం జరుగుతున్న పోరాటం అంతిమ దశకు చేరుకుందని అతి త్వరలోనే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రిజర్వేషన్ ఫలితాలు అందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల నిరీక్షణకు మాదిగ మరియు ఉప కులాల ప్రజలు అతి త్వరలోనే ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు అందరికీ అందుతాయని ఆయన అన్నారు. అనంతరం ఎం ఆర్ పి ఎస్ దామెర మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎం ఆర్ పి ఎస్ దామెర మండల కమిటీ సభ్యుల వివరాలు మండల అధ్యక్షుడు గజ్జి మధుకర్ మాదిగ, అధికార ప్రతినిధి చిలువేరు సూర్య కిరణ్ మాదిగ, ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి సాగర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గజ్జి ప్రదీప్ మాదిగ, వడ్డేపల్లి రాజేష్ మాదిగ, కార్యదర్శి గోవిందు విజయ్ కుమార్ మాదిగ, చిలువేరు ప్రవీణ్ మాదిగ, సహాయ కార్యదర్శి వడ్డేపల్లి రఘుపతి మాదిగ, బోర్ర రాజశేఖర్ మాదిగ, ప్రచార కార్యదర్శి వడ్డేపల్లి పవన్ మాదిగ, ఈ కార్యక్రమంలో రవికుమార్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి సైలాన్ బాబు, గజ్జి వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



# బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా నేరెళ్ల అజయ్



తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి
బీజేవైఎం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులుగా మిర్యాలగూడ సీతారాంపురం కి చెందిన వ్యక్తి నేరెళ్ల అజయ్ నియమకమైయ్యారు . ఈ మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాఖీ ఆదివారం నేరెళ్ల అజయ్ కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని బీజేవైఎం పటిష్టతకు తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ పరిధిలో బిజెపి జెండాని ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా గతంలో విద్యార్థుల కోసం అఖిల భారత విద్యార్థి పరిషత్ పనిచేసే, బిజెపి నల్గొండ పార్లమెంట్ సోషల్ మీడియా కో- కన్వీనర్ గా బాధ్యతలు చేశారు,. తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులు నూకల నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, రాఖీ లకు మరియు బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన గీసుకొండ పోలీసులు

**-రక్షణలోనే కాదు, సహాయంలో కూడా ముందు వరుసలో ఉన్న గీసుగొండ పోలీసు అధికారులు**




తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:
ఇటివల ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన కుటుంబానికి గీసుకొండ పోలీసులు ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే గీసుగోండ మండలం మొగిలిచర్ల (గోపాల్ రెడ్డి నగర్) కు చెందిన భవన కార్మికుడు ఉడత శివ ఆత్మహత్య చేసుకోగా, ఆదివారం గీసుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.పవన్ కుమార్ ఆధ్వర్యంలో మృతుని కుటుంభానికి ఆర్థిక సహాయం అందజేశారు. భవన కార్మికుడు ఇటీవల ఆత్మహత్య చేసుకోగా కుటుంబము రోడ్డున పడింది. మృతుడికి తల్లి, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. యజమాని మృతితో అనాథలైన కుటుంబాన్ని పోలీసులు మానవత్వం చూపించి ఐదు వేల ఆర్థిక సహాయం, అలాగే నిత్యవసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆవేశంతో ఉడత శివ ఆత్మహత్య చేసుకోవడంతో తన కుటుంబమంతా రోడ్డున పడిందని, ఇలాంటి ఘటనలు మరి ఎక్కడ జరగకుండా ఎన్ని అవంతరాలు, బాధలు వచ్చిన కష్టాలు వచ్చిన అన్నిటిని తట్టుకొని నిలవవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కుటుంబ కలహాలతో ఎవరు కూడా అఘాయిత్యాలు చేసుకోకూడదని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు వెంకన్న, జానీ పాషా, కానిస్టేబుల్ హరికృష్ణ పోలీస్ సిబ్బంది, మొగిలిచర్ల యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జైలు నుంచే కేజ్రీవాల్ పాలన

**- నీటి సమస్యల పరిష్కారం కోసం తొలి ఉత్తర్వులు**



తరంగాలు-న్యూఢిల్లీ : ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచే పరిపాలన ప్రారంభించారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో ఎదురువుతున్న నీటి, మురుగు నీటి సంబంధిత సమస్యలను పరిష్కరించాలని నీటి పారుదాల శాఖ మంత్రి అతిషిని ఆదేశిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. జైలు నుంచి క్రేజీవాల్ విడుదల చేసిన తొలి ఉత్తర్వులు ఇవే. శనివారం అర్ధరాత్రి తరువాత ఈ ఆదేశాలు తమకు అందినట్లు ఆదివారం విలేకరుల సమావేశంలో మంత్రి అతిషి తెలిపారు. జైలులో ఉన్నప్పటికీ కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలపై శ్రద్ధ చూపడం తనకు కన్నీళ్లు తెప్పించిందని ఆమె చెప్పారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి సరఫరాను పటిష్టం చేయాలని, నీటి కొరత ఎదుర్కొంటున్న ప్రాంతాలకు తగినన్ని నీటి ట్యాంకర్లను తరలించాలని ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కేజ్రీవాల్ నిర్దేశించారని చెప్పారు. అవసరమైతే లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా సహాయాన్ని కూడా తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారని, లెఫ్టినెంట్ గవర్నర్ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నట్లు మంత్రి అతిషి తెలిపారు.

# రాత్రంతా స్మశానమే నివాసమైందా....?

**-సమాజం తలదించుకునే సంఘటన**

తరంగాలు/కేసముద్రం/



కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబం ఉండడానికి ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ కూలి నాలి చేసుకుంటూ కుటుంబాన్ని వెళ్లదీసుకుంటున్న వైనం ఇద్దరు ఆడపి గుల్లల పెళ్లి చేయడానికి ఉన్న కాస్త అరగుంట స్థలాన్ని అమ్మి ఇద్దరు అమ్మాయిల పెళ్లిళ్లు చేశారు స్థలం అమ్మిన డబ్బులు పెళ్లిళ్లకు సరిపోక బయట అప్పులు చేసి అమ్మాయిల పెళ్లిళ్లు కాస్త చేశారు కానీ వారికి సొంత గూడు కట్టుకునే స్తోమత లేక అద్దె ఇళ్లలో కిరాయికి ఉంటూ కాలం వెలదీస్తున్న క్రమంలో గత సంవత్సరం ఈ కుటుంబం పెద్దదిక్కు అయినటువంటి ఉపేంద్ర భర్త రంగోజు సమ్మయ్య గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందాడు ఆరోజు కూడా అద్దెకు ఉంటున్న వీరి ఇంటి ఓనర్ మృతి చెందిన సమ్మయ్య పార్థివ దేహాన్ని బయట ఎక్కడన్నా పెట్టుకుని దహన సంస్కారాలు చేసుకోవాలని ఇంటి యజమాని అజమాయించగా దిక్కుతోచని స్థితిలో ఆరోజు రోడ్డు పక్కన చెట్టు కింద మృతదేహాన్ని పడుకోబెట్టి అంతిమ సంస్కారాలు చేయడం అందరిని కంటతడి పెట్టించిన సంఘటన గతంలో జరిగిందని, మరల ఇదే సంఘటన అదే కుటుంబానికి జరగడం చాలా బాధాకరం, ఉపేంద్ర అత్త రుక్కమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వరంగల్ నగరంలోని గాంధీ దావకానలో చికిత్స చేస్తుండగా శనివారం రాత్రి మృతి చెందిందని మృతదేహాన్ని కేసముద్రం అదే రాత్రి అంబులెన్స్ లో కేసముద్రం బయలుదేరగా ఉపేంద్ర కుటుంబం అద్దెకు ఉంటున్న యజమానికి సమాచారం అందించగా వారు మృతదేహాన్ని తీసుకురావద్దని నిరాకరించడంతో ఆ అర్ధరాత్రి ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో నిస్సహాయ పరిస్థితులతో ఆ పేద నిరుపేద కుటుంబం స్మశానం లోనే ఓ చోట మృతదేహాన్ని పడుకోపెట్టి వారు ఆ రాత్రి అంతా స్మశానంలో గడిపిన సంఘటన సభ్య సమాజం తల దించుకునేలా అమాన వీయ సంఘటన ఆ కుటుంబానికి జరగడం పట్ల సమాజం నివ్వర పోయింది, ఇలాంటి సంఘటన మరెవ్వరికీ జరగవద్దని అక్కడికి వచ్చినవారు కన్నీటి పర్వతమయ్యారు.



**పట్టా ఇచ్చిళ్ళు... జాగా ఇస్తాలే...**

ఇల్లు లేని నిరుపేదలకు గత ప్రభుత్వం 75 గజాల ఇంటి స్థలాన్ని మంజూరు చేసిందని ఇంటి స్థల నివాస పట్టాను పంపిణీ చేయడం జరిగిందని కానీ ఇప్పటివరకు లబ్ధిదారులకు స్థలం చూపించకపోగా ఎవరి ప్లాటు వారికి కేటాయించలేదని ఇంటి స్థలం మంజూరు చేసి ఉంటే మాస్తోమాతకు తగ్గ ఒక్క గది అయినా కట్టుకొని మేము మా అత్త శవాన్ని ఇలా స్మశానంలో రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ఉండాల్సిన దుస్థితి మాకు ఉండకపోయేది కదా అని బోరున విలపించారు. ప్రభుత్వాలు మారిన మా బతుకులు మారడం లేదని పేదవాడు పేదవాడుగానే కాలం చేస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వ అధికారులు జారీ చేసిన 75 గజాల ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలని ఇలాంటి సంఘటన మరల జరగకముందే అధికారులు చొరవ చూపి ఇళ్ల పట్టాల సమస్యను త్వరగా పరిష్కరిస్తే మాకు ఒక సొంత ఇల్లు ఉంటుందని ఆ కుటుంబం అధికారులను వేడుకుంటుంది.

# క్షయ నిర్మూలనకు సమిష్టి కృషి

**-ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ తదితరులు**




తరంగాలు -గుంటూరు:
ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించటానికి స్థానిక డిఎంహెచ్ఒ కార్యాలయం నుండి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వరకూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిజిహెచ్ సుశ్రుత హాల్లో సదస్సు నిర్వహించారు. డిఎంహెచ్ఒ మాట్లాడుతూ 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు క్షయ వ్యాధి గురించి అవగాహన పెంచుకోవాలని కోరారు. క్షయ వ్యాధి నివారించ తగిన జబ్బేనని అన్నారు. ఈ వ్యాధి నిర్ధారణకు ఇప్పుడు సిబినాట్, ట్రూనాట్ వంటి పద్ధతులు వచ్చాయని రెండు గంటల వ్యవధిలోనే వ్యాధి నిర్ధారణ చేసే విధంగా పరీక్షలు ఉన్నాయని వివరించారు. ఈ వ్యాధికి ప్రస్తుతం అన్ని రకాల మందులు ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా అందచేస్తున్నట్లు చెప్పారు. సదస్సులో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్, ప్రముఖ శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ జి.బాబురావు, ఎన్సిడిసిడి జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు తదితరులు ప్రసంగించి క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ర్యాలీలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ డి.శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ నాయక్, డాక్టర్ జె.త్రివేణి, డాక్టర్ ప్రవీణదీప్తి, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండల ముస్లిం కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా షేక్ ఖాదర్ ఎన్నిక





**తరంగాలు/కేసముద్రం/**
కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ముస్లింలు ఆదివారం కేసముద్రం విలేజ్ మసీదు వద్ద సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో ముస్లింలు ప్రధానంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి చర్చించడం జరిగింది. అనంతరం గౌరవ సలహాదారులుగా కేసముద్రం స్టేషన్ కు చెందిన మహమ్మద్ హాఫీజ్ మరియు పెనుగొండ గ్రామానికి చెందిన షేక్ జావిద్ పాషలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం గౌరవసలహాదారుల మరియు గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేసముద్రం మండల ముస్లిం కుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా షేక్ మైబు సుభాని (అమీనాపురం), సయ్యద్ ఖాదర్ (పెనుగొండ), మహమ్మద్ యాకూబ్ పాషా (ఉప్పరపల్లి), షేక్ సర్వర్ (కేసముద్రం విలేజ్), ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం స్టేషన్ కు చెందిన షేక్ నయీం, సహాయ కార్యదర్శులుగా మహమ్మద్ అంకూస్ (రంగాపురం), మహమ్మద్ గఫార్ (కేసముద్రం స్టేషన్), షేక్ బాష్మియా (మహమూద్ పట్నం), మహ్మద్ యాకూబ్ పాషా (కల్వల), కోశాధికారిగా షేక్ అక్బర్ (కేసముద్రం విలేజ్), మరియు సభ్యులుగా సయ్యద్ యాకూబ్ పెనుగొండ, మహమ్మద్ జావిద్ కేసముద్రం విలేజ్, మహమ్మద్ రఫీ కేసముద్రం విలేజ్, మహమ్మద్ నబిసాబ్ అర్పనపల్లి, మహమ్మద్ ఖాజా రంగాపురం, మహమ్మద్ సైదులు కోరుకొండపల్లి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్ ఇంటికన్నె, సలీంపాషా ఉప్పరపల్లి, మహమ్మద్ అమీర్ అర్పనపల్లి, షేక్ రఫీ అన్నారం, షేక్ చాంద్ పాషా అర్పనపల్లి, షేక్ సలీం అమీనాపురం ఎన్నుకోవడం జరిగింది.


# కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం సలహాదారుకు వినతి

**తరంగాలు/కేసముద్రం/**
ఆదివారం మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడు అయినటువంటి వేం నరేందర్ రెడ్డి కి కురుమ కార్పొరేషన్ గురించి ఆదివారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది కురుమ కార్పొరేషన్ గురించి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చీర అశోక్ కురుమ మరియు గౌరవ అధ్యక్షులు ముదిగిరి సాంబయ్య కురుమ మాట్లాడుతూ కురుమలు మరియు గొల్లలు వేరువేరు కేటగిలో కురుమలు బిసి-బి-11 గొల్లలు బిసి-డి-33 ఉన్నందున మా కురుమలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వేం నరేందర్ రెడ్డికి విన్నవించడం జరిగింది . దానికి వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా నా వంతు సహకారం అందిస్తానని మీ కార్పొరేషన్ ను తప్పకుండా ఏర్పాటు అయ్యే విధంగా నేను సీఎం రేవంత్ రెడ్డి కి చెప్తానని వివరించడం జరిగింది, అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ గురించి కూడా చర్చించడం జరిగింది . మీ కురుమలకు మహబూబాద్ జిల్లాలో నేను నా వంతు సహాయంగా తప్పకుండా కమ్యూనిటీ హాల్ ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు గౌండ్ల యాదగిరి , ఉపాధ్యక్షులు ఏరా ముత్తయ్య, కోరేదేవేందర్, జూకంటి కుమారస్వామి, ముదిరి కుమార్ స్వామి, కంచమొగిలి , బండి వెంకన్న, కంచ కుమార్ స్వామి మరియు కుల బంధువులు పాల్గొన్నారు



## హైదరాబాద్ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలి

– సంతోష్ గుప్తా



**తరంగాలు/ సుల్తాన్ బజార్**
హైదరాబాద్ పార్లమెంట్ ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ గుప్తా మాజీ సీఎం కేసీఆర్ ను కోరుతున్నారు. గతంలో గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కోరామని చెప్పారు. ఆయన రానున్న రోజుల్లో పార్టీ సంయున్నత అవకాశం పార్టీ కల్పిస్తుందని హామీ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ఎంపీగా అవకాశం కల్పిస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ పార్లమెంటు పరిధిలోని పార్టీ నాయకులం కలుపుకొని పోయి విజయం సాధిస్తామన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**తరంగాలు/ఉప్పునుంతల**
ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన డీసీసీ అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, సతీమణి శ్రీమతి అమ్రాబాద్ మండలం జడ్పిటిసి డా. చిక్కుడు అనురాధ, సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ ఈ కార్యక్రమం లో ఉమామహేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్, మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, యువజన కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## 27 నుంచి ప్రజాక్షేత్రంలోకి..

– మేమంతా సిద్ధం పేరుతో వైసిపి
– 'ప్రజాగళం'తో టిడిపి




**తరంగాలు–అమరావతి బ్యూరో**
రానున్న ఎన్నికలను రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్షం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఎన్నికల్లో ఫలితాలు తారుమారైతే కేంద్రంలో అధికారంలో వున్న బిజెపితో తమ పార్టీలకే ముప్పు వచ్చే ప్రమాదం వుందని, దీంతో వ్యూహాత్మకంగా వైసిపి, టిడిపి ముందుకెళ్తున్నాయి. ఎలాగైనా అధికారాన్ని కాపాడుకునేందుకు వైసిపి, అధికారం చేజిక్కించుకునేందుకు టిడిపి సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఇన్నాళ్లూ తాడేపల్లి క్యాంపు కార్యాలయం దాటి బయటకు రావడం లేదని విమర్శలు ఎదుర్కొన్న వైసిపి అధినేత, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 21 రోజులపాటు ప్రజల్లో వుండేలా మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రను చేపట్టనున్నారు. ఈ నెల 27న ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళి అర్పించి బస్సు యాత్ర మొదలుపెట్టనున్నారు. రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే ఏప్రిల్ 18 వరకూ ఈ బస్సు యాత్ర సాగేలా వైసిపి కార్యాచరణ తయారు చేసుకుంది. ఈ బస్సు యాత్ర ప్రతి జిల్లా గుండా సాగుతుంది. ప్రతి జిల్లాలో రాత్రి బస చేసి పార్టీలో అసంతృప్తులను బుజ్జగించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. అలాగే బస్సు యాత్ర సందర్భంగా భారీ బహిరంగ సభలను నిర్వహించడంతోపాటు రోజూ ఉదయం ఆయా జిల్లాల్లోని వివిధ తరగతులకు చెందిన పెద్దలు, ముఖ్యులతో సమావేశం కానున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు కూడా ఈ నెల 27 నుంచి ప్రజాగళం పేరుతో జిల్లాల పర్యటనకు వెళ్లనున్నారు. రోజుకు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బహిరంగ సభలను నిర్వహించేలా టిడిపి ప్రజాగళం కార్యక్రమాన్ని రూపొందించింది. జనసేన, బిజెపితో పొత్తులో వున్న.. ఆ పార్టీ ఇప్పటికే చాలావరకూ అభ్యర్థులను ప్రకటించింది. రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధరలు, తాగునీటి సమస్య తీవ్రంగా వుంది. ప్రధాన పార్టీలు వాటిపై దృష్టి సారించకుండా ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకునేందుకే పరిమితమవుతుండటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే హోలీ పండుగను రాష్ట్ర ప్రజలు కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని, ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. హోలి పండుగ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలన్న సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని.. కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హోలీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు. బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల హామీల అమలుతో సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందన్నారు. ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని తెలిపారు.

## హోలీ వేళ యుపిలో దుర్మార్గం

--ముస్లిం మహిళలపై రంగులతో దాడి
– నలుగురి అరెస్టు

**తరంగాలు–లక్నో**
ముస్లింల పట్ల విద్వేష జాఢ్యాన్ని పెంచిపోషిస్తున్న బిజెపి అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో హిందూత్వ ఆకతాయిలు రెచ్చిపోయారు. బిజ్నోర్‌లో హోలీ పేరుతో ముస్లిం మహిళలపై వేధింపులకు పాల్పడ్డారు. మహిళల్లో ఒకరు వృద్ధురాలు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై సర్వత్రా ఆగ్రహం



వ్యక్తంకావడంతో పోలీసులు నలుగురు దుండగులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ముస్లిం యువకుడు ఒకరు భార్య, తల్లితో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా..ఆ దారిలో హోలీ జరుపుకుంటున్న యువకులు వారిని అడ్డుకున్నారు. బైక్ మీద ఉండగానే బలవంతంగా రంగులు పులిమారు. బక్కెట్లతో నీళ్లు కుమ్మరించారు. మహిళల్లో ఒకరు వృద్ధురాలు అయినా కూడా దుండగులు రంగులు చల్లారు. బైక్ చుట్టిముట్టి 'జై శ్రీరామ్..' నినాదాలు చేయాలని పట్టుబట్టారు. ఈ ఘటనకు సంబంధించిన దుండగులను గుర్తించి, నలుగురిని అదుపులోకి తీసుకున్నామని ధాంపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# 31న ఇండియా ఫోరం మెగా ర్యాలీ

- రాంలీలా మైదాన్‌లో జరిగే ర్యాలీకి హాజరుకానున్న
- వివిధ పార్టీల నేతలు : మీడియా సమావేశంలో
- ఢిల్లీ ఇండియా ఫోరం నేతలు




**తరంగాలు-న్యూఢిల్లీ**

లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాల ఐక్యత, బలం బలోపేతం లక్ష్యంతో ఇండియా ఫోరం 31న ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో 'మహా ర్యాలీ' నిర్వహించనుంది. ప్రతిపక్షాలపై కేంద్రం దాడికి వ్యతిరేకంగా, కేజ్రీవాల్‌కు మద్దతుగా ఈ ర్యాలీలో ఇండియా ఫోరం జాతీయ నేతలు పాల్గొన్నారు. ఈ మేరకు ఆదివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆప్ మంత్రులు గోపాల్ రారు, అతిషి, సౌరభ్ భరద్వాజ్, ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అరవిందర్ సింగ్ లవ్లీ, సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాజీవ్ కున్వార్ మాట్లాడారు. తొలుత ఢిల్లీ మంత్రి గోపాల్ రారు మాట్లాడుతూ బీజేపీ నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని, 31 ఉదయం 10 గంటలకు జరిపే ర్యాలీలో పాల్గొనాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోడీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన తీరును దేశ వ్యాప్తంగా రాజ్యాంగాన్ని ప్రేమించే, గౌరవించే వారందరూ వ్యతిరేకిస్తున్నారు. ఇది కేవలం కేజ్రీవాల్ గురించి మాత్రమే కాదు. మొత్తం ప్రతిపక్షాన్ని తుడిచిపెట్టడానికి మోడీ కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారు. అమ్ముడుపోవడానికి, తలవంచడానికి సిద్ధంగా లేని వారిపై కేసులు నమోదు చేసి.. జైల్లో వేస్తున్నారు. ఈ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని బలోపేతం చేయడానికి, విస్తరించడానికి రాంలీలా మైదాన్‌లో ర్యాలీ నిర్వహించనున్నాం. ఇది ఇండియా ఫోరం మహా ర్యాలీ అవుతుంది. ఢిల్లీ ప్రజలే కాదు దేశ ప్రజలందరూ.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే వారు రాంలీలా మైదానానికి రావాలని విన్నవిస్తున్నాం"అని అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ర్యాలీ: అతిషి

'మహా ర్యాలీ' కేజ్రీవాల్‌ను రక్షించడానికి కాదు, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి అని ఢిల్లీ మంత్రి అతిషి అన్నారు. "ఇండియా ఫోరం 'మహా ర్యాలీ' అరవింద్ కేజ్రీవాల్‌ను రక్షించడానికి కాదు, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి. ప్రతిపక్షంపై బీజేపీ ఏకపక్ష దాడులు చేస్తోంది" అని ఆమె విమర్శించారు. 'దేశంలో ప్రజాస్వామ్యం అపాయంలో ఉంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. నియంతృత్వాన్ని పారదోలాల్సిన సమయం వచ్చింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించి, అభిమానించే ప్రతి ఒక్కరిని వేధిస్తున్నారు. వ్యవస్థలను ప్రధాని మోడీ తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు' అని మండిపడ్డారు. 31వ తేదీన చేపట్టే మహా ర్యాలీ రాజకీయాలకు అతీతం అని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవిందర్ సింగ్ లవ్లీ స్పష్టం చేశారు. ఇది ప్రజాస్వామ్యమా? అని ప్రశ్నించారు. ఎన్నికైన ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తున్నారని, రాజకీయ పార్టీ ఖాతాలను స్వాధీనం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ర్యాలీ చేపడుతున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతు వినిపిస్తామని అన్నారు. 31న 'ఇండియా' బ్లాక్‌కు చెందిన మిత్రపక్షాల నేతలు ఏకతాటిపైకి వస్తారని సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాజీవ్ కున్వార్ తెలిపారు. ప్రజాస్వామ్యంపై దాడులను తాము సహించబోమని అన్నారు. దీనిపై పోరాడుతామని స్పష్టం చేశారు.

# ముడుపులు చెల్లించుకో, కాంట్రాక్టులు దక్కించుకో

-బిజెపి బాండ్ల స్కాములో మరో కోణం
- అక్రమ రూటులో రూ.3.7 లక్షల కోట్ల ప్రాజెక్టులు, కాంట్రాక్టులు
- ఎలక్టోరల్ బాండ్ల కొనుగోలు చేసిన 41 కంపెనీలూ కేంద్ర ఏజెన్సీల దాడులు ఎదుర్కొన్నవే
- ఆ కంపెనీల నుంచి బిజెపికి రూ.2,471 కోట్లు అందాయి
- రూ.143 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొన్న మరో 30 డొల్ల కంపెనీలు
-నిఫ్టీ, సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీలు కొనుగోలు చేసిన 81 శాతం ఎలక్టోరల్ బాండ్లు బిజెపికే




**తరంగాలు-న్యూఢిల్లీ బ్యూరో :**


దేశ చరిత్రలోనే అతి పెద్ద స్కాముగా పేరొందిన ఎలక్టోరల్ బాండ్ల డేటా తవ్వే కొద్దీ అవినీతి గుట్టలుగుట్టలుగా బయటకొస్తోంది. ఈ అవినీతి పరంపరలో తాజాగా మరో కోణం వెలుగుచూసింది. బిజెపికి రూ.2,471 కోట్లు బాండ్ల రూపంలో ముడుపులు ముట్ట జెప్పిన 41 కంపెనీలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), ఆదాయపు పన్ను (ఐటి) వంటి కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల దాడులను ఎదుర్కొన్నవే. ఈ దాడుల తరువాత దాదాపు రూ.1,698 కోట్లు బిజెపికి ఈ కంపెనీలు విరాళంగా ఇచ్చాయి. రాజ్యాంగ విరుద్ధమైన ఎలక్టోరల్ బాండ్ల పథకం కింద, కనీసం 30 షెల్ (డొల్ల) కంపెనీలు రూ.143 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేశాయి. ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసి బిజెపికి విరాళం ఇచ్చిన 33 కంపెనీలు 172 మేజర్ కాంట్రాక్టులు, ప్రభుత్వం నుండి ప్రాజెక్ట్ అనుమతులు పొందాయి. బిజెపికి రూ.1,751 కోట్ల ఎలక్టోరల్ బాండ్ విరాళాలు ఇచ్చినందుకు, వారు మొత్తం రూ.3.7 లక్షల కోట్ల ప్రాజెక్టులు, కాంట్రాక్టులు పొందారు. పోస్ట్‌పెయిడ్ కాంట్రాక్టులు, ప్రాజెక్ట్ అనుమతులలో కేంద్రం లేదా బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు రూ.62,000 కోట్లు ఇచ్చాయి. ఆమోదానికి బదులుగా, మూడు నెలల్లోనే ఎలక్టోరల్ బాండ్ల రూపంలో పార్టీకి రూ.580 కోట్ల "ముడుపులు " లభించాయి.

గత ఏడాది ఆగస్టులో ఐటి శాఖ దాడులు జరిపిన మూడు నెలల్లోనే కల్పతరు గ్రూప్ బిజెపికి రూ.5.5 కోట్లు ఇచ్చింది. 2023 నవంబర్ 12, 2021 డిసెంబర్ 1లో ఐటి, ఈడి దాడులు జరిగిన మూడు నెలల్లో ఫ్యూచర్ గేమింగ్ బిజెపికి రూ.60 కోట్లు ఇచ్చింది. 2022 నవంబర్ 10న ఇడి రైడ్ జరిగిన మూడు నెలల్లో అరబిందో ఫార్మా బిజెపికి రూ. 5 కోట్లు ఇచ్చింది. నిఫ్టీ, సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీలు కొనుగోలు చేసిన 81 శాతం ఎలక్టోరల్ బాండ్లు బిజెపికే వెళ్లాయి.

15 నిఫ్టీ లిస్టెడ్ కంపెనీలు రూ.646 కోట్లు, ఎనిమిది సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీలు రూ.337 కోట్ల విలువ చేసిన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేశాయి. నిఫ్టీ లిస్టెడ్ కంపెనీలు కొనుగోలు చేసిన రూ.646 కోట్లలో ఒక్క బిజెపికే రూ. 521 కోట్లు (81 శాతం) ముట్టాయి.. సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీలు కొనుగోలు చేసిన రూ.337 కోట్లు బిజెపికే అందాయి. . సెన్సెక్స్‌లోని ఎనిమిది కంపెనీలు భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రా టెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా ఉన్నాయి. ఈ కంపెనీలన్నీ కూడా నిఫ్టీ జాబితాలో ఉన్నాయి. ఇందులో మరో ఏడు డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్, దివీస్ లాబరేటరీస్, సిప్లా, గ్రాసిమ్, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, యుపిఎల్ లిమిటెడ్ ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ల పథకంతో నాలుగు రకాల అవినీతి జరిగిందని, ఎలక్టోరల్ బాండ్ల పథకం స్వతంత్ర దేశంలో అతిపెద్ద స్కామ్‌లలో ఒకటి అని సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ పేర్కొన్నారు. "మొదటిది చందా దో, ధందాలో (విరాళం ఇచ్చి వ్యాపారం చేసుకోండి), రెండోది హఫ్తా-వసూలి (దోపిడీ), మూడోది ది లో రిష్వత్ దో (బ్యాగ్ కాంట్రాక్ట్, లంచం ఇవ్వండి)" అని విమర్శించారు.

# రష్యాలో నరమేధం వెనుక..?

- ఐఎస్ హస్తమా..లేక ఎవరు
- ఎఫ్ఎస్‌బీ ఆరా



రష్యా రాజధానికి వాయవ్య దిశలో సంగీత ఉత్సవాలకు వేదిక అయిన క్రోకస్ సిటీ హాల్ శుక్రవారం అర్ధరాత్రి టెర్రరిస్టు దాడికి గురైంది. టెర్రరిస్టులు అసాల్ట్ రైఫిల్స్ తో సందర్శకులపై దాడి సంఘటనా స్థలం నుంచి పారిపోయే ముందు టెర్రరిస్టులు భవనంలో పెద్ద ఎత్తున మంటలను సృష్టించారు. నరమేధానికి పాల్పడిన నలుగురు ప్రత్యక్ష టెర్రరిస్టులతో సహా 11 మందిని , పాయింట్-బ్లాంక్ రేంజ్‌లో వారిని కనపడకుండా కాల్చడం జరిగింది. పక్కనే ఉన్న షాపింగ్ మాల్‌ను కూడా టెర్రరిస్టులు లక్ష్యంగా చేసుకుని, దానికి నిప్పంటించారు. శనివారం అదుపులోకి తీసుకున్నట్లు రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్ఎస్‌బీ) తెలిపింది. నలుగురు నిందితులు ఉక్రెయిన్‌కు పారిపోయే క్రమంలో పట్టుబడ్డారని ఏజెన్సీ తెలిపింది. దాడిలో మరణించిన వారి సంఖ్య 150కి చేరుకుందని రష్యా ఇన్వెస్టిగేటివ్ కమిటీ తెలిపింది. ఈ టెర్రరిస్టు కాల్పుల్లో 200 మంది గాయపడ్డారు. వారిని ఆస్పత్రిలో చేరారని మాస్కో రీజియన్ అధికారులు చెప్పార

నిందితుల గుర్తింపు గురించి, దాడికి సంబంధించిన పరిస్థితుల గురించి సమాచారం ఇంకా పూర్తిగా వెలువడలేదు. దాడి జాగ్రత్తగా ఒక ప్రణాళిక ప్రకారం చేయబడిందని, ఎక్కువగా ప్రాణనష్టం జరిగేలా చూడటం జరిగిందని ఎఫ్ ఎస్‌బీ పేర్కొంది. ఘటనపై లోతైన విచారణ జరుగుతోంది. ఇప్పటివరకు తెలిసిన విషయాలు ఇలా ఉన్నాయి: నలుగురు ప్రాథమిక అనుమానితులను ఉక్రెయిన్ సరిహద్దులో ఉన్న రష్యాలోని బ్రయాన్స్క్ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నట్లు ఎఫ్ ఎస్‌బీ ఒక ప్రకటనలో తెలిపింది. తెల్లటి రెనాల్ట్ క్లియో కారులో పారిపోతున్న టెర్రరిస్టులను రష్యన్ లా ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు కొద్దిసేపు వెంబడించిన తరువాత, అనుమానితులు కారును విడిచిపెట్టారని, వారిలో ఒకరిని అక్కడే అదుపులోకి తీసుకోగా, ఆ తర్వాత మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు రష్యన్ మీడియా రిపోర్ట్ చేసింది. దాడికి పాల్పడిన నలుగురితో సహా ఈ సంఘటనకు సంబంధించి మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకున్నట్టు శనివారం ఎఫ్ ఎస్ బీ ఒక ప్రకటనను విడుదల చేసింది. పట్టుబడిన పదకొండు మంది పేర్లు లేదా జాతీయతలపై రష్యన్ అధికారులు ఎటువంటి డేటాను విడుదల చేయలేదు. ప్రాథమిక అనుమానితుల్లో ఎవరికీ రష్యా పౌరసత్వం లేదని రష్యా అంతర్గత మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. అనుమానితులలో ఒకరు "డబ్బు కోసం" నేరానికి పాల్పడ్డానని పేర్కొన్నట్టు లా ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు అతనిని విచారిస్తున్న సమయంలో చిత్రీకరించిన విడియోలో కనపడింది. ఆ వ్యక్తి తనకు 500,000 రూబిళ్లు (5,418 యూఎస్‌డాలర్లు) ఇస్తానని వాగ్దానం చేశారని, దాడికి ముందు తన డెబిట్ కార్డ్ అకౌంట్‌కు సగం బదిలీ చేశారని పేర్కొన్నాడు. శుక్రవారం నాటి దాడి సూత్రధారులను సంప్రదించడానికి ముందు సుమారు ఒక నెల క్రితం తాను టెలిగ్రామ్‌లో కొంతకాలంగా "ఒక బోధకుడి ద్వారా ఉపన్యాసాలు వింటున్నానని" ఆ అనుమానిత టెర్రరిస్టు చెప్పాడు. బహిరంగంగా జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో అనుమానితుల్లో ఎవరూ ఏ తీవ్రవాద గ్రూపుకు విధేయత చూపలేదు.

# మోడీని 28 పైసల ప్రధాని అని పిలుద్దాం

- తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్



చెన్నై: ప్రధాని మోడీపై తమిళనాడు మంత్రి, డీఎంకే నాయకుడు ఉదయనిధి స్టాలిన్ విరుచుకుపడ్డారు. అభివృద్ధి విషయంలో రాష్ట్రంపై ఆయన నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని విమర్శించారు. ఇకపై మోడీని 28 పైసల ప్రధాని అని పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎందుకంటే పన్ను రూపంలో రాష్ట్రం చెల్లించే ప్రతి రూపాయిలో కేంద్రం 28 పైసలు మాత్రమే తిరిగి మనకు వస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే రాష్ట్రాలకే అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే మనం మోడీని 28 పైసల ప్రధాని అని పిలుద్దామని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామనాథపురం, థేనిలో ఉదయనిధి ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడు చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీయడానికే కేంద్రం జాతీయ విద్యా విధానాన్ని (ఎన్‌ఈపీ) తీసుకొచ్చిందని ఆరోపించారు. అదేవిధంగా నిధుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాలు, నీట్ నిషేధం వంటి అంశాల్లో తమిళనాడుపై కేంద్రం వివక్ష చూపిందని విమర్శించారు. మధురైలో నిర్మిస్తున్న ఎయిమ్స్ హాస్పిటల్‌కు సంబంధించి శంకుస్థాపనకు ఉపయోగించిన ఇటుకను ప్రదర్శించారు. నీట్ నిర్మాణం ముందుకు సాగడం లేదనడానికి ఇదే నిదర్శమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలోనే ప్రధాని తమిళనాడు పర్యటనకు వస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న ఒకే విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడుతాయి.

# విద్యా వ్యవస్థపై నూతన ప్రభుత్వం దృష్టి సారించాలి

-యూటీఎఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**తరంగాలు-నల్లగొండ**



విద్యావ్యవస్థ బాగు కోసం నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. యూటీఎఫ్ సంఘం వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన 'ఉపాధ్యాయ ఉద్యమం- నేటి సవాళ్లు' అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పదేండ్లకాలంలో పాఠశాల విద్య పూర్తిగా నిర్లక్ష్యానికి గురై ప్రమాణాలు తగ్గిపోయాయని విమర్శించారు. నూతన ప్రభుత్వం విద్యాశాఖపై దృష్టి కేంద్రీకరించి, మెరుగైన విద్య కొరకు విద్యాశాఖను పునర్‌సమీక్షించాలని కోరారు. అప్పారి వెంకటస్వామి లాంటి నాయకులు నిస్వార్థమైన సేవలందించడం వల్ల నేడు ఉపాధ్యాయులు మెరుగైన వసతులు అనుభవిస్తున్నారని తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధాన పత్రం విద్యను కాషాయీకరించే విధంగా ఉందన్నారు. కవి ఎగ్బాల్, రోమిల్లా థాపర్ రచనలను, భగత్‌సింగ్ లాంటి వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగిస్తున్నారని విమర్శించారు. సభ అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ పరిస్థితిపై వర్క్‌షాప్ నిర్వహించారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తీసుకోవాల్సిన కర్తవ్యాలపై చర్చించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, జి.నాగమణి, రాష్ట్ర మైనారిటీ గురుకులాల అధ్యక్షులు జి.రాంబాబు, టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశం, ఉపాధ్యక్షులు శ్రీనివాసచారి, అరుణ, కోశాధికారి శేఖర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సీహెచ్.అరుణ, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జి.నర్సింహ, రాజు, విజయలక్ష్మి, మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు సరళ, గోవర్ధన్, జిల్లా పౌరస్పందన వేదిక అధ్యక్షులు అంజిరెడ్డి, తాప్రా అధ్యక్షులు శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేయండి

**తరంగాలు-హైదరాబాద్**




ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలంతా కలిసికట్టుగా పనిచేసి మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానాలను గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్సీ అభ్యర్థి,ముఖ్యనేతలతో ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. దాదాపు రెండు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఇతర అంశాలపై నేతలతో చర్చించారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్ధేశం చేశారు. పోలింగ్ బూత్‌ల వారీగా నేతలు బాధ్యతలు తీసుకుని సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవను ప్రజలకు వివరించాలన్నారు. వంద రోజుల ప్రజా పాలనలో కాంగ్రెస్ అమలు చేసిన గ్యారంటీలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. నేతలంతా సమన్వయంతో పనిచేసి ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలతో పాటు ఎమ్మెల్సీని గెలిపించుకోవాలని కోరారు.

ఎడిటర్: రఘ్షం నాగరాజా RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# ఆపిల్‌లో లేఆఫ్స్

## వరుసగా ప్రాజెక్టులు మూసేస్తున్న టెక్ దిగ్గజం



గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్.. ఐ-ఫోన్లు అన్నా.. ఆపిల్ వాచ్‌లు అన్నా.. అందరూ ఎగిరి గంతేస్తారు. ఎంతో విలువైన ఆపిల్ కంపెనీలో ఉద్యోగం అంటే ఇక వేరే చెప్పాలా.. కానీ, ఆపిల్ తన ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగులను కుదిస్తోందని వార్తలొచ్చాయి. ఐ-ఫోన్ తయారీ సంస్థ ఆపిల్.. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రాజెక్టును మూసేయాలని నిర్ణయానికి వచ్చింది. దీంతో ఆ ప్రాజెక్టులో పని చేస్తున్న ఉద్యోగులకు లే-ఆఫ్ ఇవ్వనున్నదని తెలుస్తున్నది.కొంత కాలం క్రితం 'సెల్ఫ్ డ్రైవింగ్ కారు' ప్రాజెక్టును మూసేసింది. ఇప్పుడు తమ స్మార్ట్ వాచ్ డిస్ ప్లే డిజైనింగ్ అండ్ డెవలపింగ్ ప్రాజెక్టును మూసేస్తున్నది. కొంత కాలం క్రితం మైక్రో ఎల్ఈడీ టెక్నాలజీతో కూడిన స్క్రీన్ల తయారీని నిలిపేసింది. మైక్రో ఎల్ఈడీ టెక్నాలజీతో కూడిన స్క్రీన్లు, విజువల్స్ ఎంతో మెరుగ్గా ఉండటంతో అందరూ 'ఆపిల్ వాచ్' కొనుక్కునే వారు. అయితే, డిస్ ప్లే తయారీ ఖర్చు ఎక్కువ కావడంతో ఆపిల్ తన డిస్ ప్లే ఇంజినీరింగ్ టీంలో మార్పులు చేస్తున్నదని సమాచారం. ఈ నేపథ్యంలో అమెరికా, ఆసియా ఖండాల్లోని ఆపిల్ యూనిట్లలో డజన్ల కొద్దీ పోస్టులను తొలగిస్తున్నది. దీంతో ఎంత మంది ఉద్యోగులను తొలగిస్తున్నారన్న సంగతి ఆపిల్ వెల్లడించలేదు. ఉద్యోగులు పని చేస్తున్న ప్రాజెక్టులను మూసేయడానికి ముందు వారు ఇతర ప్రాజెక్టుల్లో తమకు వీలైన ఉద్యోగం వెతుక్కునేందుకు అనుమతి ఇస్తుంది. కానీ అందరికీ ఆ అవకాశం రాదు. కనుక మిగతా వారిని ఇంటికి సాగనంపేందుకు ఆపిల్ చర్యలు తీసుకుంటున్నదని బ్లూంబర్గ్ ఓ వార్తా కథనం ప్రచురించింది.

# టీసీఎస్‌కు భారీ లాస్ రిలయన్స్ కు లబ్ధి




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,10,134.58 కోట్లు కోల్పోయి, రూ.14,15,793.83 కోట్లకు పరిమితమైంది. టాప్-10 సంస్థల్లో టీసీఎస్‌తోపాటు ఐదు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.98 లక్షల కోట్లు పతనమైంది. వాటిలో ఇన్ఫోసిస్, ఎఫ్ఎంసీజీ మేజర్ హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఉన్నాయి. ఇన్ఫీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.52,291.05 కోట్లు నష్టపోయి రూ.6,26,280.51 కోట్లకు పరిమితం కాగా, హెచ్‌యూఎల్ రూ.16.834.82 కోట్లు పతనమై రూ.5,30,126.53 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.11.701.24 కోట్ల పతనంతో రూ.5,73,266.17 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.6,996.87 కోట్లు కోల్పోయి రూ.10,96,154.91 కోట్లతో సరిపెట్టుకున్నది.మరోవైపు రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.49,152.89 కోట్లు పెరిగి రూ.19,68,748.04 కోట్లకు చేరుకున్నది. ఎస్బీఐ, ఐటీసీ, భారత్ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ పుంజుకున్నది. ఎస్బీఐ ఎం-క్యాప్ రూ.12,851.44 కోట్లు పెరిగి రూ.6,66,133.03 కోట్లు, ఐటీసీ ఎం-క్యాప్ రూ.11,108.51 కోట్ల లబ్ధితో రూ.5,34,768.59 కోట్లకు, భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.9,430.48 కోట్లు లాభ పడి రూ.6,98,855.66 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.8,191.79 కోట్లు పుంజుకుని రూ.7,65,409.98 కోట్లకు చేరుకున్నది.

# బిజినెస్

## ఆ రెండు మోడల్స్ మారుతీ కార్ల రీకాల్ అసలు సమస్య అదే..!



భారతదేశంలో మారుతీ కార్లకు ఉన్న క్రేజ్ వేరు. ముఖ్యంగా మారుతీ కార్లు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లగా అమ్మకాల్లో గుర్తించదగిన స్థానంలో ఉన్నాయి. ఫీచర్లతో పాటు ధర విషయంలో ఈ కార్లు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ 16,000 యూనిట్లకు పైగా బాలెనో, వ్యాగన్‌ఆర్లాను రీకాల్ చేసిందనే విషయంలో ఆటోమొబైల్ రంగాన్ని షాక్‌కు గురి చేసింది. ఫ్యూయల్ పంప్లో లోపం ఏర్పడే అవకాశం ఉన్నందున మారుతీ కంపెనీ జూలై 30, 2019 నుంచి నవంబర్ 1, 2019 మధ్య తయారు చేసిన బాలెనోకు సంబంధించిన 11,851 యూనిట్లు, 4,190 యూనిట్ల వ్యాగన్‌ఆర్ రీకాల్ చేసింది. ఇంధన పంపు ఇంజిన్ ఆగిపోవడానికి లేదా ఇంజిన్ స్టార్టింగ్ సమస్యలకు దారి తీస్తుందని వివరించింది. ఈ నేపథ్యంలో మారుతీ కార్ల రీకాల్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మారుతి సుజుకి అధీకృత డీలర్ వర్క్ షాప్‌ల ద్వారా పార్ట్ రీప్లేస్మెంట్ కోసం సంప్రదించాలని ప్రకటనలో కోరింది. ఈ భర్తీ ఉచితంగా చేస్తారని పేర్కొంది. బాలెనో, వ్యాగన్ ఆర్ తయారీదారులకు అత్యంత ప్రజాదరణ పొందిన మోడళ్లలో ఒకటిగా ఉంది. వ్యాగన్‌ఆర్ బడ్జెట్ హ్యాచ్ బ్యాక్ అయితే బాలెనో ప్రీమియం హ్యాచ్ బ్యాక్‌గా ఉంది. మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ ధర రూ.5.54 లక్షల నుంచి రూ.7.38 లక్షల మధ్య ఉండగా, బాలెనో ధర రూ.8.07 లక్షల నుంచి రూ.11.68 లక్షల మధ్య ఉంటుంది. దీనికి ముందు మారుతీ సుజుకి 87,000 యూనిట్ల ఎస్-ప్రెస్సో, ఈకో వ్యాన్లకు రీకాల్ జారీ చేసింది. స్టీరింగ్ వీల్ సెటప్‌లో మారుతి సుజుకి గుర్తించిన లోపం కారణంగా ఈ వాహనాలను రీకాల్ చేసినట్లు జూలై 24న ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రభావిత వాహనాలు గత రెండు సంవత్సరాలుగా తయారు చేశారు. ఎస్-ప్రెస్సో, ఎకోకు సంబంధించిన ప్రభావిత మోడళ్ల యజమానులు ఏదైనా చెల్లించాల్సిన అవసరం లేకుండా సమస్యను పరిష్కరించడానికి సమీపంలోని డీలర్లను సంప్రదించాలని సూచించారు. రెండు సంవత్సరాల క్రితం మారుతీ సుజుకి మోటార్ జెనరేటర్ యూనిట్ లోపం కారణంగా సియాజ్, విటారా బ్రెజ్జా, ఎక్స్‌ఎల్ 6 పెట్రోల్ వేరియంట్లతో సహా దాదాపు రెండు లక్షల యూనిట్ల వివిధ మోడళ్లను రీకాల్ చేయాల్సి వచ్చింది. మునుపటి సంవత్సరంలో మారుతి 1.34 లక్షల యూనిట్ల కంటే ఎక్కువ వ్యాగన్‌ఆర్, బాలెనో హ్యాచ్ బ్యాక్‌లను ఫ్యూయల్ పంప్లలో తప్పుగా ఉన్నందున రీకాల్ చేసింది. అదే సంవత్సరంలో మారుతి 63,493 యూనిట్ల సియాజ్, ఎర్టిగా, ఎక్స్‌ఎల్6 పెట్రోల్ స్మార్ట్ హైబ్రిడ్ వేరియంట్లను తప్పుగా ఉన్న మోటార్ జనరేటర్ యూనిట్ కోసం రీకాల్ చేసింది.

# స్పోర్ట్స్

## బోణీ కొట్టిన రాజస్థాన్



ఐపీఎల్ 17వ సీజన్‌లో మరో మ్యాచ్ ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగింది. హోరాహోరీగా జరిగిన పోరులో రాజస్థాన్ రాయల్స్ అద్భుత విజయం సాధించింది. ఆద్యంతం నువ్వానేనా అన్నట్టు సాగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ సేన 20 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ పై గెలుపొందింది. కెప్టెన్ సంజూ శాంసన్(82 నాటౌట్), రియాన్ పరాగ్(43)లు భారీ స్కోర్ అందించగా.. అనంతరం లక్నో బ్యాటర్లు నికోలస్ పూరన్(64 నాటౌట్), కెప్టెన్ కేఎల్ రాహుల్(58) హడలెత్తించారు. సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించి లక్ష్యాన్ని కరిగిస్తూ వచ్చారు. కానీ, ఆఖర్లో రాజస్థాన్ బౌలర్లు పుంజుకొని కట్టడి చేశారు. దాంతో, రాజస్థాన్ 17వ సీజన్‌ను విజయంతో ఆరంభించింది.ఐపీఎల్‌లో గొప్ప రికార్డు ఉన్న పేసర్ ట్రెంట్ బౌల్ట్ ఆదిలోనే నిప్పులు చెరిగాడు. బుల్లెట్ లాంటి బంతులతో లక్నో టాపార్డర్‌ను కూల్చాడు. డేంజరస్ ఓపెనర్ క్వింటన్ డికాక్(4), దేవ్‌దత్ పడిక్కల్(0)ను ఔట్ చేసి లక్నోను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. నండ్రె బర్గర్ ఓవర్‌లో ఆయుష్ బదోనీ(1) సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

## కేకేఆర్ విజయంలో హీరో బౌలర్ మ్యాచ్ ఫీజులో 60శాతం కోత



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ విజయం సాధించింది. కేకేఆర్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఆఖరి ఎవర్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. గెలుపులో కీలక పాత్ర పోషించిన బౌలర్‌కు మ్యాచ్ ఫీజులో 60శాతం కోత విధించారు. మ్యాచ్‌లో సహనం కోల్పోయి దురుసుగా ప్రవర్తించినందుకు మ్యాచ్ ఫీజులో కోత విధించారు. కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్‌లో హైదరాబాద్‌తో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ జట్టు బౌలింగ్ ఎంచుకున్నది.కకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 208 పరుగులు చేసి.. ప్రత్యర్థి సన్‌రైజర్స్ జట్టుకు 209 విజయలక్ష్యాన్ని నిర్దేశించింది. మయాంక్, అభిషేక్ శర్మ జట్టుకు శుభారంభం అందించారు. ఇద్దరు కలిసి 5.3 ఓటర్లలో 60 పరుగులు చేశారు. ఆరో ఓవర్‌లో బౌలింగ్‌కు వచ్చిన హర్షిత్ తొలుత మయాంక్ అగర్వాల్ వికెట్ తీశాడు. వికెట్‌ను తీసిన ఆనందంలో మయాంక్ దగ్గరకు వెళ్లి ఫ్లయింగ్ కిస్ ఇచ్చాడు. అయితే, మయాంక్ ఏమీ అనకుండా బౌలర్‌ను చూస్తూ పెవిలియన్‌కు వెళ్లిపోయాడు. ఇక ఆఖరి ఓవర్‌లో ఎస్ఆర్‌హెచ్ జట్టుకి 13 పరుగులు కావాల్సి ఉండగా.. హర్షిత్ రాణా వేసిన తొలి బంతిని క్లాసెన్ సిక్సర్‌గా మలిచాడు. హైదరాబాద్ జట్టును క్లాసెన్ విజయం ముంగిట వరకు తీసుకువచ్చిన క్లాసెన్.. ఆ తర్వాత మరో భారీ షాట్ ఆడేందుకు యత్నించి సుయాష్ శర్మకు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. హర్షిత్ రాణా చివరి ఐదుబంతుల్లో కేవలం రెండు పరుగులు ఇచ్చి 20 వికెట్లు కూల్చి కేకేఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, మ్యాచ్‌లో బౌలర్ వ్యవహారశైలిపై భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్ సందర్భంగా హర్షిత్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని లెవల్-1ని రెండుసార్లు ఉల్లంఘించినందుకు 60శాతం జరిమానా విధించారు.

## ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు..



శ్రీలంక యువ ఆల్‌రౌండర్ కమిందు మెండిస్ క్రికెట్ చరిత్రలో రికార్డులు తిరగరాశాడు. 147 ఏండ్లలో ఎవరివల్లా కానీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ వచ్చి రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకాలు బాదిన తొలి క్రికెటర్‌గా చరిత్రపుటల్లోకెక్కాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో కమిందు ఈ ఫీట్ సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 102 రన్స్ కొట్టిన కమిందు.. రెండో ఇన్నింగ్స్‌లోనూ రెచ్చిపోయాడు. బంగ్లా బౌలర్లను చెడుగుడు ఆడుకుంటూ శతకం బాదేశాడు. 164 రన్స్‌తో జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. ధనంజయ డిసిల్వా(108) కూడా సెంచరీతో మెరిశాడు. దాంతో, లంక రెండో ఇన్నింగ్స్‌లో 418 పరుగులు చేసింది.

## ముంబైని వణికించిన గుజరాత్ కెప్టెన్‌గా హిట్ కొట్టిన శుభ్‌మన్



ఐపీఎల్ 17వ సీజన్ ఐదో మ్యాచ్‌లో మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ అద్భుత విజయం సాధించింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ పై 6 పరుగుల తేడాతో గెలుపొందింది. అహ్మదాబాద్ స్టేడియంలో 169 పరుగుల స్వల్ప ఛేదనలో ముంబైని గుజరాత్ పేసర్లు వణికించారు. చివరి ఓవర్లో ఉమేశ్ యాదవ్ రెండు వికెట్లు తీసి గుజరాత్‌ను గెలిపించాడు. దాంతో, శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా బోణీ కొట్టగా.. ముంబై సారథిగా తొలి మ్యాచ్‌లోనే హార్దిక్ పాండ్యా ఓటమి చవిచూశాడు.ఐపీఎల్ ఫేవరెట్ జట్ల మధ్య హోరాహోరీ ఫైట్ ఫ్యాన్స్‌ను అలరించింది. 169 పరుగుల లక్ష్యం చిన్నదే అయినా.. హిట్టర్లతో నిండిన ముంబై గెలుపు వాకిట తడబడింది. ఇంపాక్ట్ ప్లేయర్ డేవిడ్ బ్రెవిస్(46), రోహిత్ శర్మ(43)లు తప్ప మిగతావాళ్లంతా నిరాశపరిచారు. గుజరాత్ పేసర్లు మోహిత్ శర్మ, జాన్సన్‌లు సూపర్ స్పెల్‌తో ముంబైని కట్టడి చేశారు.

# ఆ నిర్మాత వల్ల రెండేళ్లు వృథా అయ్యాయి..



అచ్చ తెలుగు సోయగం.. చాందిని చౌదరి! తీర నగరం విశాఖలో పుట్టిపెరిగిన ఈ భామ.. లఘుచిత్రాలతో కెరీర్ మొదలుపెట్టింది. 'కేటుగాడు'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి.. 'మను'తో విమర్శకుల ప్రశంసలు అందుకున్నది. 'కలర్ ఫొటో'తో యూత్‌లో క్రేజ్ సంపాదించుకున్నది. తాజాగా.. విశ్వక్‌సేన్‌తో కలిసి 'గామి' చిత్రంలో పెద్దపెద్ద సాహసాలే చేసింది. అందం.. అభినయంతో టాలీవుడ్‌లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయితో మాటా ముచ్చట! నా అభిమాన దర్శకుడు మణిరత్నం. ఎప్పటికైనా ఆయన దర్శకత్వంలో నటించాలన్నది నా కల. అన్ని జానర్స్ సినిమాలు చేయాలన్నదే నా లక్ష్యం. నేను చిన్నప్పుడు త్రోబాల్ బాగా ఆడేదాన్ని. అందులో చాంపియన్‌ను కూడా! కథలు కూడా బాగా రాసేదాన్ని. పెద్దయ్యాక రైటర్‌గా స్థిరపడాలని అనేకునేదాన్ని. ఇండస్ట్రీలో నటన తర్వాత.. దర్శకత్వం చేయాలన్నది నా డ్రీమ్! ప్లాట్‌ఫామ్ ఏదైనా.. మంచి పాత్ర ఉంటే తప్పకుండా చేస్తాను. ఈ పాత్రే చేయాలన్న నిబంధన ఏదీ పెట్టుకోలేదు. కానీ, నాకు ఇబ్బందిగా అనిపిస్తే మాత్రం.. ఎంత డబ్బు ఇచ్చినా చేయను. సమయం ఎంతో విలువైనది. సినిమా పరిశ్రమలో దాని విలువ మరింత ఎక్కువ. అయితే, ఒక నిర్మాత వల్ల రెండేళ్ల సమయం వృథా చేసుకోవాల్సి వచ్చింది. లేకుంటే.. ఈపాటికి ఇంకా మంచిస్థాయిలో ఉండేదాన్ని. కొన్ని కథలు విన్నప్పుడు.. నన్ను నేను నియంత్రించుకోలేను. 'గామి' అలాంటిదే! ఈ కథ విన్నప్పుడే.. ఈ చిత్రంలో తప్పకుండా భాగం కావాలని ఫిక్సయ్యాను. మామూలుగా అయితే.. ఒక కథకు ఓకే చెప్పడానికి నేను కొంచెం టైమ్ తీసుకుంటాను. 'గామి'కి మాత్రం వెంటనే ఓకే చెప్పేశాను. నా మనసుకు చాలా తృప్తినిచ్చిన సినిమా ఇది




# విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ టీం క్రేజీ అప్‌డేట్

విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి ఫ్యామిలీ స్టార్ . గీతగోవిందం ఫేం పరశురాం డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో మృణాళ్ ఠాకూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే గ్లింప్స్, టీజర్ రిలీజ్ చేసి ఫ్యామిలీ స్టార్‌గా విజయ్ దేవరకొండ సందడి ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేశాడు పరశురాం. తాజాగా మూవీ లవర్స్‌కు అదిరిపోయే అప్‌డేట్స్ అందించారు మేకర్స్. ఫ్యామిలీ స్టార్ థర్డ్ సాంగ్ మధురం కదాను మార్చి 25న లాంఛ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అదేవిధంగా ఫ్యామిలీ స్టార్ ట్రైలర్‌ను మార్చి 28న విడుదల చేయనున్నారు. చాలా ఎక్జయిటింగ్‌గా ఉందంటూ ట్వీట్ చేశాడు విజయ్ దేవరకొండ. సాంగ్ లుక్‌తోపాటు విజయ్ ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఫ్యామిలీ స్టార్ పాపులర్ డిజిటల్ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారని తెలిసిందే. వచ్చే నెల కోసం మీ మనిషి తిరిగి వచ్చేశాడు.. ఫ్యామిలీ స్టార్‌ను చూసేందుకు కేవలం రెండు వారాలు మాత్రమే ఉంది.. అంటూ ట్వీట్ చేసి అందరినీ ఖుషీ చేశాడు విజయ్ దేవరకొండ. ఇటీవలే అమెజాన్ ప్రైమ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ, మృణాళ్ ఠాకూర్, నిర్మాత దిల్ రాజు సూపర్ స్టైలిష్ లుక్‌లో దిగిన ఫొటోలు ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. మరోవైపు ఫ్యామిలీ స్టార్ టైటిల్ లుక్, గ్లింప్స్, టీజర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. లైన్‌లో నిలబడి ఉల్లిపాయలు తేవడం.. టైంకు లేచి పిల్లలను రెడీ చేసి స్కూల్ పంపించడమనుకున్నావా.. సెటిల్‌మెంట్ అంటే..? అంటే అని అజయ్ ఘోష్ అంటుంటే.. భలే మాట్లాడతారన్నా మీరంతా.. ఏ ఉల్లిపాయలు లైన్‌లో నిలబడి కొంటే వాడు మనిషి కాదా..పిల్లలను రెడీ చేస్తే వాడు మగాడు కాదా.. ఐరనే వంచాలా ఏంటీ.. కొబ్బరికాయ తేవడం మర్చిపోయా.. తలకాయ కొట్టేశా అంటూ గ్లింప్స్‌లో విజయ్ దేవరకొండ మ్యాన్లీగా క్లాస్ లుక్‌లో చెబుతున్న మాస్ డైలాగ్స్ క్లాస్, మాస్ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి.




# మరో బాలీవుడ్ నటి రాజకీయాల్లో


మరో బాలీవుడ్ నటి రాజకీయాల్లో అడుగుపెట్టనుంది. బీహార్‌లోని భాగల్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆ నటి పోటీయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. బాలీవుడ్ నటి నేహా శర్మ భాగల్‌పూర్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరపున బరిలోకి దిగనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు ఆమె తండ్రి భాగల్‌పూర్ ఎమ్మెల్యే అజయ్ శర్మ తెలిపారు. సీట్ల సర్దుబాటులో భాగంగా ఆ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి దక్కినట్లయితే తన కూతురు, బాలీవుడ్ నటి నేహా శర్మను అభ్యర్థిగా ప్రతిపాదిస్థానని చెప్పారు. అలా కాకుండా పార్టీ తననే పోటీచేయాలని కోరితే బరిలో నిలబడతానని వెల్లడించారు. నేహా శర్మ.. ఇమ్రాన్ హష్మీ హీరోగా నటించిన క్రూక్ సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తర్వాత ఆమె తానాజీ, యమ్లా పాగ్లా దీవానా-2, తుమ్‌బిన్-2, ముబారకన్ వంటి సినిమాల్లో నటించారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే నేహాకు.. ఇన్‌స్టాగ్రామ్‌లో 2.1 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.



# దుల్కర్ సల్మాన్ రూట్‌లో కమల్ హాసన్

ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు కమల్ హాసన్ . ఈ స్టార్ యాక్టర్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'థగ్ లైఫ్' . మణిరత్నం దర్శకత్వంలో KH234 ప్రాజెక్టుగా వస్తోంది. ఐశ్వర్యలక్ష్మి, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, త్రిష, జయం రవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా మొదట మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్‌ను కీ రోల్ కోసం తీసుకోగా.. డేట్స్ సర్దుబాటు కాని కారణంగా ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్టు అప్‌డేట్ కూడా అందించారు మేకర్స్. ఈ స్టార్ హీరో బాటలోనే మరో యాక్టర్ పయనించబోతున్నాడన్న వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. ఇటీవలే సినిమా షూటింగ్‌ను సెర్బియాలో ప్లాన్ చేశారు. మణిరత్నంతోపాటు లీడ్ యాక్టర్లంతా అక్కడికి వెళ్లారు. అయితే కమల్ హాసన్ అందుబాటులో లేకపోవడంతో షూట్ రద్దయింది. తాజా గాసిప్ ప్రకారం డేట్స్ షెడ్యూల్ సెట్ అవకపోవడంతో జయం రవి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు నుంచి తప్పుకోవాలని చూస్తున్నాడట. ఇది అధికారిక వార్త కాకున్నా.. ఒకవేళ ఇదే నిజమైతే కమల్ హాసన్ సినిమాకు మాత్రం భారీ నష్టమేనని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనిపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.ఇప్పటికే మేకర్స్ ఐశ్వర్యలక్ష్మి, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, త్రిష, జయం రవి అండ్ మేకర్స్ టీంతో డిజైన్ చేసిన వీడియోను షేర్ చేయగా.. ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ పాన్ ఇండియా చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. థగ్ లైఫ్ చిత్రాన్ని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ మూవీకి నేషనల్ అవార్డు విన్నర్, (ఆర్ఆర్ఆర్ఎడిటర్) శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కమల్ హాసన్ దీంతోపాటు శంకర్ డైరెక్షన్‌లో ఇండియన్ 2 చేస్తున్నాడని తెలిసిందే. మరోవైపు హెచ్ వినోథ్ దర్శకత్వంలో KH233లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సమర్పణలో హెూంబ్యానర్ రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్‌పై కమల్ హాసన్-ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు

# విక్రమ్ ధ్రువ నక్షత్రం రిలీజ్ డేట్ ఫైనల్..!



కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి ధ్రువ నక్షత్రం: యుద్ధ కాండం . గౌతమ్ వాసు దేవ్ మీనన్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో పెళ్లి చూపులు ఫేం రీతూవర్మ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. వాయిదా పడుతూ వస్తోంది. రిలీజ్‌పై నెలకొన్న డైలామాకు ఇకనైనా చెక్‌పడుతుందా.. ? అని ఎదురుచూస్తున్న అభిమానుల కోసం ఓ ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ధ్రువ నక్షత్రం ఫైనల్‌గా ఏప్రిల్ 11న విడుదల కానుందని, దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే మూవీ లవర్స్ , అభిమానులకు పండగే అని చెప్పొచ్చు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ధ్రువ నక్షత్రం పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. విక్రమ్ హెలికాప్టర్ యాక్షన్ సీక్వెన్స్ కు సంబంధించిన లుక్‌తోపాటు పలు స్టిల్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో గౌతమ్ మీనన్ గూస్‌బంప్స్ తెప్పించే స్టైలిష్ యాక్షన్ సీన్లను పెట్టాడని ఇప్పటివరకు రిలీజ్ చేసిన లుక్స్ చెబుతున్నాయి విక్రమ్ సూట్‌కేస్ పట్టుకొని సూపర్ స్టైలిష్‌గా నడుచుకుంటూ వస్తున్న స్టిల్‌తోపాటు మెడలో స్కార్ఫ్, స్టైలిష్ బ్లాక్ గాగుల్స్ వేసుకున్న విక్రమ్ చేతిలో పిస్తోల్ పట్టుకొని అగ్రెసివ్‌గా కనిపిస్తున్న లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతన్నుయి. ధ్రువ నక్షత్రం తమిళ, తెలుగు ట్రైలర్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ముంబై దాడులు జరిగినప్పుడు అక్కడికి ఎన్ఎస్‌జీ హెలికాప్టర్ రావడం బాగా ఆలస్యమైంది.. అంటూ సాగే డైలాగ్స్ సినిమా అతి ముఖ్యమైన మిషన్ నేపథ్యంలో సాగనున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ మూవీలో ఐశ్వర్యారాజేశ్, సిమ్రాన్, రాధికా కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఒంద్రగ ఎంటర్‌టైన్‌మెంట్, కొండదువోం ఎంటర్‌టైన్‌మెంట్, ఎస్కేప్ ఆర్టిస్ట్స్ మోషన్స్ పిక్చర్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**